ong-10_ong-10.qxd 3/15/2026 12:16 AM Page 1






## భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదు

- దేవదాయ శాఖ డిసి ఎన్ సుజాత



**అనకాపల్లి మార్చి 14 :(ప్రభాతవార్త)**
ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు రాష్ట్ర పండగ గా గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని దేవదాయ ధర్మాదాయ శాఖ పండగ ప్రత్యేక అధికారిని ఎం సుజాత ఆదేశించారు. దేవస్థానంలో శనివారం జాతర, కొత్త అమావాస్య పండగ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఆలయమంతా పరిశీలించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. క్యూలైన్లు, చలువ పందిళ్ళను ఆమె పరిశీలించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి పాలన అందించాలన్నదే జననాయకుడు ఆకాంక్ష

- ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**అనకాపల్లి మార్చి 14 ; (ప్రభాతవార్త)**
ప్రజలకు మంచి పాలన అందించాలని లక్ష్యంతో జననాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనకాపల్లి నియోజకవర్గంలో శనివారం వైభవంగా నిర్వహించారు. స్థానిక జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి , శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జనసేన కార్యాలయం నందు పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ నందు మొక్కలు నాటారు. జిల్లా ఎన్టీఆర్ హాస్పిటల్ నందు రక్తదాన శిబిరం, రోగులకు, బాలింతలకు పండ్లు, రొట్లు పంపిణీ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ జన సైనికులకి జననాయకులకి 13వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సామాన్యులకి అన్యాయం జరుగుతుందని, సామాన్యుల కోసం పోరాటం చేయాలని ఉద్దేశంతో 2007 లో కామన్ మాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ సంస్థను ఏర్పాటు చేశారని అన్నారు. అనంతరం రాజకీయంగా ప్రజలకు అండగా నిలబడడం కోసం ఒక మంచి ఆశయంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్రానికి మంచి ప్రయోజనాలు చేకూర్చాలని రాష్ట్ర యువతకు రైతాంగానికి మంచి భవిష్యత్తు అందించాలని ఉద్దేశంతో ఆదర్శమైనటువంటి పరిపాలన ఉండాలని మంచి ఆలోచనతో 2014 జనసేన పార్టీని స్థాపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ హాస్పిటల్ నందు నిర్మాణ పనులు పర్యవేక్షించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి మార్చి 14 (ప్రభాతవార్త)**
స్థానిక ఎన్టీఆర్ జిల్లా వైద్యాలయంలో కోటి 40 లక్షలు నిధులతో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ శనివారం సంబంధిత అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగ్నేసిత ఇండియా లిమిటెడ్ వారి సహకారంతో సి ఎస్ ఆర్ నిధులు సుమారు 1 కోటి 40 లక్షల రూపాయలతో డి అడిక్షన్ సెంటర్, మదర్ ఫీడింగ్ అండ్ వెయిటింగ్ హాల్ , మోడరన్ మార్చురీ రూమ్ మూడు భవనాల మంజూరైనట్లుగా తెలిపారు. నూతనంగా నిర్మించే భవనాలు యొక్క సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. అనంతరం హాస్పిటల్ యొక్క అత్యవసర విభాగాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు కోసం వైద్యులను, రోగులను వివరాలు అడిగి తెలుసుకుని పరిశుభ్రమైన వాతావరణంతో కూడిన, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన చేశారు. ఎన్టీఆర్ హాస్పిటల్ ఆవరణలో ఉన్న అన్న క్యాంటీన్ ని సందర్శించి అక్కడ వాతావరణం పరిశీలించి ప్రజల నుండి భోజనం క్వాలిటీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, భోజనం క్వాలిటీగా ప్రజలకు అందించాలని, క్వాలిటీ విషయంలో రాజీ పడేది లేదని కాంట్రాక్టర్లకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు, డాక్టర్ డి డి నాయుడు, తాడి శాంతి కుమారి పాల్గొన్నారు .

## శ్రీశ్రీశ్రీ చోడమాంబిక అమ్మవారు పుట్టుక జాతర మహోత్సవం పోస్టర్ విడుదల



**(రాంబిల్లి మార్చి 14 ప్రభాతవార్త)**
రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన కార్యాలయంలో అచ్చుతాపురం మండలం చోడపల్లి లో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ చోడమాంబిక అమ్మవారు పుట్టుక జాతర మహోత్సవ పోస్టర్ ను శనివారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతర మార్చి 23వ తేదీ నుండి 31వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని, ఈ పవిత్ర మహోత్సవాల్లో గ్రామస్తులు, భక్తజనులు, దాతలు అందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందవలసిందిగా కోరారు, ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ



**అగనంపూడి, ప్రభాతవార్త**
జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, హాస్పిటల్ సూపర్డెంట్ గోపికృష్ణ చేతుల మీదుగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడుతుందని ఆయన అన్నారు. హాస్పిటల్ డైరెక్టర్ దాసరి త్రినాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రమణారెడ్డి, గవర సోమశేఖర్, దాసరి శ్రీను, కరణం పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీగణపతి మోటార్ మెకానిక్ యూనియన్ సభ్యులకు ఆర్థిక సహాయం

**(ఎస్ రాయవరం మార్చి 14, ప్రభాతవార్త)**
యూనియన్ సభ్యులకు అండగా ఉంటామని పులి సత్తిబాబు అన్నారు. శనివారం శ్రీ లక్ష్మీ గణపతి మోటార్ మెకానిక్ యూనియన్ అడ్డ రోడ్డు యూనియన్ సభ్యులు శ్రీను.ఎలక్ట్రీషన్ రాజు వీరిద్దరికి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉండటంతో యూనియన్ సభ్యులు తెలుసుకొని తోటి మెకానికులకి ఆర్థిక సాయం చేయాలని ఉద్దేశంతో యూనియన్ సభ్యులందరూ నిర్ణయించుకుని 20,500/ రూపాయలు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో యూనియన్ ఎం శివరాజు. డి శ్రీనివాసరావు. వెంకట్రావు బుజ్జి.సతీష్.నాని. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేట నియోజకవర్గానికి నిధులు కేటాయింపు

- స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు సన్నద్ధం కావాలి: మంత్రి "అనిత"



**(నక్కపల్లి/ అడ్డ రోడ్డు/ ప్రభాతవార్త)**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల్లో కూటమి నాయకత్వంలో విజయం సాధించే విధంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలని ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కార్యకర్తలకు పిలుపునిచ్చారు నక్కపల్లిలోని క్యాంప్ కార్యాలయం వద్ద పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో శనివారం ఉదయం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత నియోజకవర్గ నాయకులకు శుభవార్త తెలియజేశారు. మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం భారీగా నిధులు మంజూరవుతున్నాయని మంత్రి తెలిపారు. నియోజకవర్గ రూపురేఖలు మార్చేలా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ ప్రకటనపై పాయకరావుపేట నియోజకవర్గ నాయకులు హర్షం వ్యక్తం చేసి మంత్రి అనితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధానంగా యస్. రాయవరం మండలం పెద్దఉప్పలం-లింగరాజుపాలెం మధ్య బ్రిడ్జ్ నిర్మాణానికి రూ.13 కోట్లు, కోటవురట్ల మండలం ఇందేశమ్మవాక వద్ద కొండను తొలిచి రోడ్డు నిర్మాణానికి రూ.16 కోట్లు మంజూరు అయ్యాయని మంత్రి అనిత వెల్లడించారు.నక్కపల్లి, యస్. రాయవరం మండలాల ప్రజల దశాబ్దాల కల నెరవేరేలా వైద్యం, విద్యా రంగాల్లో కీలక నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని రూ.32.80 కోట్లతో 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు ట్రోమా కేర్ సెంటర్ ఏర్పాటు చేయడానికి కూడా అనుమతి లభించిందన్నారు. పెనుగొళ్ళు ఆసుపత్రి అభివృద్ధికి మరో రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యారంగంలో భాగంగా జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. ఉపాధి అవకాశాల కోసం నక్కపల్లి మండలంలో "స్వయం" పేరుతో డ్రై ఫిష్ యూనిట్, రాజయ్యపేటలో బీసీ వెల్ఫేర్ హాస్టల్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అనిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 23న స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ విచ్చేస్తున్నారని చెప్పారు. ఈ పర్యట నను విజయవంతం చేయాలని నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు మంత్రి అనిత పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, చించెలుపు ప్రదీప్, పిఏసిఎస్ అధ్యక్షులు వెలగ శ్రీనివాసరావు, కొప్పిశెట్టి బుజ్జి ,దార్ల కృష్ణ ,మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, రాష్ట్ర డైరెక్టర్లు విలియం కేరి, పెద్దిరెడ్డి చిట్టిబాబు ,పార్టీ జిల్లా నాయకులు వినోద్ రాజు, వైబోయిన వెంకటరమణ, బొలిశెట్టి గోవిందు ,కురుందాసు నూకరాజు,గోసల శ్రీకాంత్, గుర్రం రామకృష్ణ, అయినంపూడి అప్పలరాజు, రెడ్డి వరహాలు, ఏళ్ల వరహాలు ఉన్నారు.

## పేరుకే ఫ్రీ బస్సు.. నానా అవస్థలు పడుతున్నాము..

- పిసిసి చీఫ్ ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన మహిళలు.!



**(అడ్డురోడ్డు, ప్రభాతవార్త)**
పేరుకే ఉచితంగా బస్సు ప్రయాణం అంటూ మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆర్టీసీ నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రధానమైన సెంటర్లో ఆపడం లేదని కిలోమీటర్ పొడవున పరుగులు పెట్టాల్సి వస్తుందని మండలంలోని వెదుళ్ళపాలెం న్యాయం పూడి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీలు కలుసుకోవడానికి వచ్చిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఎదుట మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉచితంగా బస్సు ప్రవేశపెట్టి బస్సు ఎక్కడానికి వెళ్లిన పిల్లల్ని స్కూలుకు పంపాలని వెళ్లిన బస్సులు సెంటర్లో ఆపడం లేదని ఇబ్బంది పడుతున్నామని వారు ఆపకపోవడం వలన పిల్లలను ఆటోలో పంపాల్సి వస్తుందని ఆమె ఎదుట మొరపెట్టుకున్నారు. స్పందించిన షర్మిల రెడ్డి హుటాహుటిన అనకాపల్లి ఆర్టీసీ డిఎం కు ఫోన్లో మాట్లాడారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని డి ఎం కు కోరారు. స్పందించిన ఆమె అటువంటి పరిస్థితి మరోసారి రాకుండా జిల్లా మొత్తం చర్యలు చేపడతామని షర్మిల రెడ్డికి చెప్పారు .ఈ సందర్భంగా స్పందించిన డిఎంకు అభినందనలు తెలిపారు. ఆమెతోపాటు మాజీ కేంద్ర మంత్రి వర్యులు జెడి శేళం,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కామన ప్రభాకర్రావు, రాష్ట్ర ఒబిసి కాంగ్రెస్ అధ్యక్షుడు శొంటి నాగరాజు,రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, జిల్లా ఒబిసి అధ్యక్షుడు బొంతు రమణ,మాడుగుల్లు ఇంచార్జి పడాల కొండల రావు,అనకాపల్లి ఇంచార్జి కోటేశ్వరరావు, పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ మారుతి చక్రవర్తి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మెల్ల గోవిందరావు, జిల్లా పార్టీ సీనియర్ నాయకులు మేడేటి శంకర్ ,ప్రగడ చక్రరావు ,ఎన్ ఎస్ వి సత్యనారాయణ, ఎస్. రాయవరం బొడ్డు గోవిందు తదితరులు ఉన్నారు.

## పేకాట శిబిరం పై పోలీసులు దాడి



**కసింకోట, మార్చి 14, ప్రభాతవార్త;**
మండలంలోని తాళ్లపాలెం పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్న శిబిరంపై కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో జూదంపై పోలీసులు దాడి నిర్వహించారు. కాసిమ్కోట సీఐ ఎ. స్వామి ఎస్ఐ మనోజ్ కుమార్, పోలీసు సిబ్బంది శిబిరంపై దాడి చేసి పేకాట రాయులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో పేకాట ఆడుతూ జూదానికి పాల్పడుతున్న 5 మంది వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి 52 పేకాట కార్డులు, రూ. 6,200/ నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు ఇటువంటి అక్రమ జూద కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## శ్రీ నూకంబిక ఆలయంలో భారీ అన్న సమారాధన

**అనకాపల్లి మార్చి 14 (ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం సహకారంతో అమ్మవారి మాల ధారాల సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో శనివారం కొత్త అమావాస్య, జాతర సందర్భంగా ఆలయ ఆవరణంలో 5000 మందికి భారీ అన్న సమారాధన నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) ప్రారంభించారు. అనంతరం అమ్మవారి ఘటాలు ఊరేగింపు జరిగింది. మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణ ఘటాలు ఊరేగింపులు ప్రారంభించారు. ఊరేగింపులో, నియోజవర్గ ఇన్చార్జ్ భీమర శెట్టి రామ్ కి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, డిసి ఎన్ సుజాత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి ఘటాలు, శోలాలు, అమ్మవారి డాన్సులు, పులి వేషాలు, దాండియా డాన్స్, తంబోలా డ్రమ్స్, పలు సంస్కృత కార్యక్రమాలు, అమ్మవారు అలంకరణలతో నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అమ్మవారి నామస్మరంతో ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, బిఎస్ఎన్ జోగులాయుడు, సంఘ సేవకుడు కాండ్రేగుల శ్రీరామ్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు,యర్రవరపు సంతోషి కుమారినాగేష్, కూటమి పార్టీ నాయకులు,మాలధారణ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**(రాంబిల్లి మార్చి 14 ప్రభాతవార్త)**
రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామంలో ఉన్న జనసేన కార్యాలయంలో జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరితంగా కార్యక్రమాలను నిర్వహించారు, ముందుగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ స్థాపకుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలను స్మరించుకున్నారు, అనంతరం కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపన వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ప్రజల సమస్యలను పరిష్కరించడం మరియు సమాజంలో న్యాయం సమానత్వం నెలకొల్పడం అని తెలిపారు, ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పారదర్శక పాలన కోసం జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చూపిస్తున్న మార్గంలో ప్రతి కార్యకర్త ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు, ప్రస్తుత రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి జనసేన పార్టీ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు, యువతకు అవకాశాలు కల్పించడం, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జనసేన లక్ష్యం అని తెలిపారు, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త గ్రామస్థాయి నుండి కృషి చేయాలని సూచించారు, ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు, అవసరమైన వారికి ఆహార పంపిణీ, రక్తదాన శిబిరాలు, చలివేంద్రాలు మొదలగు కార్యక్రమాలు చేపట్టారు, సమాజానికి సేవ చేయడం ద్వారానే పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు, మహిళా కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పట్నాల దేవా ఏర్పాటుచేసిన వీధిలైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు



**ఎలమంచిలి, మార్చి 14, ప్రభాతవార్త:**
మండలంలోని కొత్తలో పంచాయతీ పరిధిలోని పేరంటాలపాలెం గ్రామంలో కొత్తలి జనసేన నాయకులు పట్నాల దేవ సుమారు మూడు లక్షల రూపాయల తన సొంత నిధులతో జాతీయ రహదారి రోడ్డు నుండి గ్రామంలోకి విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు ఏర్పాటు చేశారు. వీటిని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నాయకులు గ్రామాలలో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం వల్ల వారు గుర్తుండేలా ప్రజలు గుర్తుపెట్టుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రాజాన శేషు, మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టా లోవ కుమారి, జనసేన నాయకులు, కొత్తలి జనసేన నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మత్స్యకారులను ఎస్ టి జాబితాలో చేర్చాలి.. పిసిసి చీఫ్ షర్మిలారెడ్డికి వినతి.!



**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**
నక్కపల్లి మండలం వెదుళ్ళపాలెం న్యాయం పూడి గ్రామాల వద్ద ఉపాధి హామీ రక్షణ యాత్రలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలుసుకోవడానికి వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డిని ఆంధ్ర మత్స్యకార జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిక్కి కోదండరావు మర్యాదపూర్వకంగా కలిసి మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం అందజేశారు. పరిశీలించిన ఆమె కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు షర్మిలారెడ్డిని కలిసిన వారిలో పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మీసాల సుబ్బన్న, పాయకరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చక్రవర్తి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికారులు ప్రతినిధి మేడేటి శంకర్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుమ్మెల్ల గోవిందు తదితరులు ఉన్నారు.

## పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలా రెడ్డికి ఘనసత్కారం.!



**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**
నక్కపల్లి మండలం వెదుళ్ళపాలెం న్యాయం పూడి గ్రామాల వద్ద ఉపాధి హామీ రక్షణ యాత్రలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలుసుకోవడానికి వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న, జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ చక్రవర్తి ల నాయకత్వంలో పాయకరావుపేట నియోజకవర్గం నాయకత్వం తో పాటు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుమ్మల్ల గోవిందరావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుమ్మెల గోవిందరావు షర్మిల రెడ్డిని రైతు రథంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా గుమ్మెల్ల గోవిందరావు, చక్రవర్తి, పార్టీ కార్యకర్తలను నాయకులను ఆమె అభినందించారు. షర్మిల రెడ్డిని అభినందించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికారులు ప్రతినిధి మేడేటి శంకర్, ఉమ్మడి గోవిందరావు, ఎన్ ఎస్ వి సత్యనారాయణ, ప్రగడ చక్రరావు, మారుతి ఆదయ్య కుమారులు తదితరులు ఉన్నారు.

## రాజయ్యపేట గ్రామానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావాలి.!



**(నక్కపల్లి,ప్రభాతవార్త)**
మండలంలోని రాజయ్యపేట ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో గ్రామానికి పేరు తీసుకురావాలని టిడిపి నాయకులు పిక్కి గంగరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర హోం , విపత్తుల నిర్వహణ శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనితమ్మ ఆశయ సాధన కోసం పదో తరగతి విద్యార్థులు 100 శాతం మార్కులతో ఉత్తీర్ణులు అవ్వాలని ఆశీర్వదిస్తూ పిల్లలకు హాల్ టికెట్స్ పంపిణీ చేశారు. రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు మాట్లాడుతూ 100 శాతం మార్కులతో ఉత్తీర్ణులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి 5000 రూపాయలు, రెండవ బహుమతి 3000 రూపాయలు, మూడో బహుమతి 2000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొంది గుర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముల వారి కల్యాణానికి పెండ్లి రాట



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
మండలంలోని ఉపమాక గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా 4వ సప్తాహం (7 రోజులు నిర్విరామముగా భజన కార్యక్రమం ) జిల్లాలో వివిధ గ్రామాల ప్రముఖ భజన బృందాలను తీసుకొచ్చి భజన కార్యక్రమాలు నిర్వహించి చివరి రోజు శ్రీ సీతారాములు వారి కళ్యాణం ఘనంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శనివారం రాట ముహూర్తం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, గ్రామ సర్పంచ్ ప్రగడ వీరబాబు,సిద్ధాబత్తుల కృష్ణ,కొప్పిశెట్టి శ్రీను,ప్రగడ బుజ్జి,తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వాసు, బద్ది హరి, సిద్ధాబత్తుల సత్తిబాబు, అనపర్తి జగ్గారావు,కొప్పిశెట్టి వెంకటేష్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జరుపుకున్న జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం



**(అచ్చుతాపురం మార్చి 14 ప్రభాతవార్త)**
మండల కేంద్రంలో ఉన్న పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఘనంగా నిర్వహించారు, ముందుగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చూపిస్తున్న మార్గంలో జనసేన నాయకులు, కార్యకర్తలు నడవాలని కోరారు,గ్రామ గ్రామాల్లో పార్టీ జెండాను ఎగరవేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు, రైతులు, కార్మికులు పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు, ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు, రక్తదాన శిబిరాలు, చలివేంద్ర కేంద్రాలు, మజ్జిగ పంపిణీ మొదలగు కార్యక్రమాలు చేపట్టారు, ఈ కార్యక్రమంలో నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

ong-11._ong-11..qxd 3/15/2026 12:15 AM Page 1






## కన్నబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ

**పాడేరు,మార్చి14, ప్రభాతవార్త:**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు ని పాడేరు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి తనను ఎస్.కోట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా నియమించినందుకుగాను కన్నబాబు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకం ఉంచి తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు.

## గ్యాస్ కష్టాలు సిలిండర్లకు క్యూ కడుతున్న వినియోగదారులు

- మూతపడనున్న హోటల్స్, టీ దుకాణాలు

**అరకు రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:**



దేశవ్యాప్తంగా గ్యాస్ కష్టాలు తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో అరకులోయలో కూడా గ్యాస్ కష్టాలు మొదలయ్యాయి. నిన్న మొన్నటి వరకు ఇంటింటికి గ్యాస్ సరఫరా అవుతుండేది. అయితే అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన యుద్ధ ప్రభావంతో గ్యాస్ కొరత ఏర్పడిన సంగతి విధితమే. అరకులోయలో భారత్, ఇండన్, హెచ్. పి కి సంబంధించిన గ్యాస్ సరఫరా అవుతున్నాయి. అయితే వీటిలో స్థానికంగా ఇండన్ గ్యాస్ గౌడన్ ఉండడంతో సరఫరా సజావుగా జరుగుతూనే ఉంది. భారత్ గ్యాస్ కు మాత్రం స్థానికంగా గౌడన్ లేకపోవడంతో, మైదాన ప్రాంతం నుండి వచ్చి గ్యాస్ సరఫరా చేస్తుండడం, దీనికి తోడు భారత్ గ్యాస్ వినియోగదారులు ఎక్కువగా ఉండడంతో అరకు లోయ లో గ్యాస్ కష్టాలు మొదలయ్యాయి. భారత్ గ్యాస్ కోసం వినియోగ ధారులు భారులు తీరుతున్నారు. గ్యాస్ కోసం ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నా నిభందనలు ఉండడంతో వినియోగ ధారులు గ్యాస్ కోసం అలాగే పేర్లు నమోదు కోసం క్యూ కడుతున్నారు. కాగా అరకు లోయలో రోజురోజుకు గ్యాస్ కష్టాలు పెరుగుతుండడంతో స్థానికంగా ఉన్న రెస్టారెంట్లు, హోటల్లు, టీ స్టాల్ల , నిర్వహణ ఇబ్బందిగా మారి మూతబడునున్నాయి. ఈ నేపథ్యంలో లో శనివారం మైదానం ప్రాన్గత మాడుగుల నుండి వచ్చిన భారత్ గ్యాస్ వ్యాన్ వద్ద కొద్దిసేపు వినియోగదారుల మధ్య తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న పోలీస్ లు అక్కడకు చేరుకొని పరిస్థితి ని చక్కదిద్దరూ.

## వర్తనాపల్లిలో పర్యటించిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**పాడేరు,మార్చి14, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ వర్తనపేట గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు పరిశీలించి, గ్రామస్థులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలు పరిశీలించాలని అధికారులకు సూచన. గ్రామ ప్రజల కోరిక మేరకు స్థానిక శివాలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థుల వినతి మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. అనంతరం పాడేరు ఘాట్ రోడ్డులోని శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పాదాలను దర్శించుకున్న పవన్ కళ్యాణ్. రాష్ట్ర ఆహార పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, పవన్ కళ్యాణ్ తో ఉన్నారు.

## సినీ హీరో సుమన్‌తో కలిసి శ్రీ అనంత వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**అరకు రూరల్, మార్చి 14, ప్రభాతవార్త :**



అరకు నియోజకవర్గం, అనంతగిరి మండలం, ఎన్ ఆర్ పురం గ్రామ పంచాయతీ పరిధిలో కొలువైయున్న శ్రీ అనంత వెంకటేశ్వర స్వామి (వైకుంఠ గిరి) ని శనివారం సినీ హీరో సుమన్ తో కలిసి అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం కు అందజేసి, దుస్సాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారి చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ మితుల, మాజీ అనంతగిరి మండలం ఎంపీపీ శెట్టి నీలవేణి, వైసీపీ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ, వైసీపీ అనంతగిరి మండల పరిశీలకులు సెంబీ సన్యాసి రావు, మాజీ వాలసి గ్రామపంచాయతీ సర్పంచ్ బాక గురుమూర్తి, సోషల్ మీడియా ప్రతినిధి సెంబి సుందర్ రావు, వైసీపీ నాయకులు శిల్ప థామస్, నేగాల తమయ్య, పల్లిబోయిన లచ్చన్న ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం

**పాడేరు,మార్చి24, ప్రభాతవార్త:**





ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ శనివారం పాడేరు మండలం నందిగరువు గ్రామంలో పర్యటించడానికి హెలికాప్టర్లో లగిశపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు పవన్ కళ్యాణ్ హెలికాప్టర్ లో చేరుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పూలను అందజేసి ఘన స్వాగతం పలికారు.అలాగే జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరు గంగులయ్య పూల బైకును అందజేసి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్ర గిరిజన సహ కార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రోడ్లు, తాగునీరు, ఆరోగ్యం, విద్య, ఉపాధి, గిరిజన అభివృద్ధికి సంబంధించిన అంశాలను వివరించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కిడారి శ్రావణ్ కుమార్ కోరగా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటా మని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు చైర్మన్ శ్రావణ్ కుమార్ తెలిపారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంకు వినతి

**అరకులోయ, మార్చి 14, ప్రభాతవార్త :**



ఉద్యోగ భద్రత కల్పించాలని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ను ఎస్సీ,ఎస్టీ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు వినతి పత్రం ద్వారా కోరారు. శని వారం అరకులోయ మండల కేంద్ర పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ లో ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసారు. ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, రాష్ట్రంలో గత 10 నుండి 20 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ పద్ధతి లో సుమారు 576 మంది వివిధ హోదాల్లో పని చేస్తున్నామని తెలిపారు. ఎంతో నిజాయితీ నిబద్దలతో, చాలీ చాలని వేతనములతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ, దుర్భరమైన జీవితము అను భవిస్తూ, గృహ నిర్మాణ సంస్థను,ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంను నమ్ముకుని విధులు నిర్వహి స్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ ఓఎస్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఒడిలో అభివృద్ధి జాడలు.. గిరిజనం మధ్య ప్రగతి ప్రణాళికలు

### అబ్బురపరిచిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నందిగరువు పర్యటన







**పాడేరు,మార్చి14, ,ప్రభాతవార్త**

భారీ వేదికలు లేవు. హోర్డింగులు, డీజే శబ్దాల హోరు లేదు. పచ్చటి ప్రకృతి ఒడిలో, ప్రతి అడుగులోనూ ప్రగతి ప్రణాళికలు రూపొందిస్తూ, ఇప్పటి వరకు ప్రజలకి ఏం చేశాం? ఇంకా ఏం చేయొచ్చు అని ఆలోచనలు చేస్తూ.. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మన్యం గ్రామాల్లో గిరి పుత్రుల మధ్య వినూత్నంగా నిర్వహించారు జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలు, కొత్తగా నిర్మించిన రోడ్లు జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేదికలయ్యాయి. అడవితల్లి బాట కార్యక్రమం ద్వారా నిర్మించిన రోడ్లు, జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిలు, గిరిజన గూడాల్లో ఉన్న స్కూళ్లను పరిశీలిస్తూ ముందుకు సాగిన పవన్ కళ్యాణ్ గిరిపుత్రుల చెంతకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన గ్రామాల్లో సౌకర్యాల కల్పన, ఉపాధి కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. మాటామంతి కార్యక్రమం ద్వారా ఏజెన్సీ ప్రజలతో మమేకం అయ్యారు. పాడేరు నియోజకవర్గం పరిధిలోని ఓనూరు, నందిగరువు తదితర గ్రామాలు ఈ వేడుకలకు వేదికగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఓనూరు కూడలి వద్ద జెండా ఆవిష్కర ణజనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈసారి గ్రామ స్థాయిలో నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చిన పవన్ కళ్యాణ్, తానూ ఓ మారుమూల గిరిజన గ్రామంలో అడవిబిడ్డల మధ్య జరుపుకొన్నారు. ఓనూరు కూడలి వద్ద నిర్మించిన నూతన జెండా స్థూపాన్ని ఆవిష్కరించి పార్టీ శ్రేణులకి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పీఎం జన్ మన్ (అడవితల్లి బాట) ద్వారా నిర్మించిన రోడ్లు పరిశీలనఅనంతరం పీఎం జన్ మన్ పథకం ద్వారా ఓనూరు జంక్షన్ నుంచి నందిగరువు వరకు 2.4 కిలోమీటర్ల పొడుగున నిర్మించిన నూతన రహదారిని కాలినడకన పరిశీలించారు. రూ. 1.70 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణ శైలి పవన్ కళ్యాణ్ ని ఆకట్టుకుంది. కొండలను తొలచి, మార్గమధ్యంలో ఉన్న బండలను తొలగించి, ఎంతో కష్టపడి నాణ్యత వ్యవహారంలో రాజీపడకుండా నిబద్ధతతో రోడ్డును పూర్తి చేసిన అధికారులను అభినందించారు. 2.4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం మధ్యలో 8 కల్వర్టులు నిర్మించాల్సి వచ్చిందని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు. కాలినడకన వెళ్తూ.. కల్వర్టులు, రోడ్లకు ఇరువైపులా గిరిజనుల సాగులో ఉన్న పొలాలను పరిశీలించారు. చిన్నారులతో కలసి థ్యాంక్యూ మోదీజీ అంటూ రోడ్డు నిర్మాణానికి పీఎం జన్ మన్ నిధులు కేటాయించినందుకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పోడు వ్యవసాయ కమతాల్లో చేపట్టిన భూ అభివృద్ధి పనుల వివరాలు అధికారులు పవన్ కళ్యాణ్ కి వివరించారు. కొండవాలు పోడు భూముల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన రాళ్ల గోడలను పరికించారు.

- వినూత్నంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- గిరిపుత్రుల మధ్య పార్టీ జెండా ఆవిష్కరించిన పవన్ కళ్యాణ్
- అడవి బిడ్డలతో మమేకమైన ఉప ముఖ్యమంత్రి
- కాలినడకన అడవితల్లి బాట రోడ్ల నాణ్యత పరిశీలన
- సమస్యలు తెలుసు కుంటూ.. స్పాట్ లో పరిశీలిస్తూ సాగిన పవన్‌కళ్యాణ్
- జల్ జీవన్ మిషన్ పథకం పనుల పరిశీలన
- తాగునీటి సౌకర్యానికి నిధులిచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు



ఆప్యాయంగా స్వాగతించిన గిరిజనం తమ గ్రామాలకు కొత్త రోడ్డు వేయడంతో పాటు జల్ జీవన్ మిషన్ పథకం కింద శుద్ధమైన తాగునీరు అందించే ఏర్పాటు చేసిన ఉపముఖ్యమంత్రివర్యులకు గిరిజనులు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ఓనూరు జంక్షన్ వద్ద సంప్రదాయ థింసా నృత్యంతో ఆహ్వానం పలికారు. తమ గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఓనూరు గ్రామం వద్ద ఆడపడుచులు తాము పండించిన గులాబీలు పవన్ కళ్యాణ్ కి అందజేస్తూ స్వాగతం పలికారు. కొత్త కుళాయిల్లో నీటి నాణ్యత పరిశీలనఅనంతరం ఓనూరు గ్రామ పంచాయతీ పరిధిలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా చేపట్టిన తాగునీటి పథకం వివరాలను అధికారులు వివరించారు. మొత్తం రూ. 8.30 లక్షల వ్యయంతో 60 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇవ్వగా అందులో 50 శాతం మ్యాచింగ్ గ్రాంట్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చినట్టు తెలిపారు. గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన కుళాయిల వద్దకు వెళ్లి బిందెతో నీటిని పట్టి నీటి స్వచ్ఛతను పరిశీలించారు. ప్రజల అవసరాలకు సరిపడా నీరు అందుతుందా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందించినందుకు గ్రామస్తులతో కలసి ప్రధాని నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు తెలుపుతూ ప్లకార్డు ప్రదర్శించారు. పాఠశాల భవనం పరిశీలన, విద్యార్థులకు స్టేషనరీ కిట్లు అనంతరం ఓనూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, మండల ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు స్వీట్లు, పౌష్టికాహార కిట్లు అందజేశారు. గర్భిణులకు, అంగన్వాడీ వర్కర్లకు నూతన వస్త్రాలు బహూకరించారు. అనంతరం స్కూల్లో విద్యార్థులను పలుకరించారు. వారితో కలిసి ఫోటోలు దిగారు. దెబ్బ తిన్న ఫ్లోరింగ్ కు తక్షణం మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. మన బడి మన భవిష్యత్ కార్యక్రమం కింద ఇప్పటికే స్కూల్ మరమ్మతులకు నిధులు మంజూరైనట్టు అధికారులు తెలిపారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,పుస్తకాలు, ఇతర స్టేషనరీతో కూడిన కిట్లను బహూకరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు నూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ఇస్తున్న రోజు వారీ మెనూ వివరాలను పరిశీలించారు. ఓనూరు గ్రామంలో నిర్మించిన సిమెంట్లు రోడ్ల నాణ్యత పరిశీలించి, మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం కూడా చేపట్టాలని సూచించారు. స్పాట్ లో కొత్త రోడ్ల మంజూరు ఓనూరు, నందిగరువు మార్గం మధ్యలో కొండ దిగువున ఉన్న కొత్తపాలెం గ్రామస్తులు పవన్ కళ్యాణ్ ని కలిశారు. తమ గ్రామానికి రోడ్డు, తాగునీటి సౌకర్యం, పాఠశాల భవనం కావాలని కోరుతూ గిరిజన ఆడపడుచులు వినతిపత్రం అందజేశారు. సమస్య చెప్పిన వెంటనే సంబంధిత శాఖల ఉన్నతాధికారులను పిలిచి తక్షణం కొత్తపాలెం గ్రామస్తులు కోరిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఎంపిక చేసిన అత్యంత దాహార్తి కలిగిన 3 వేల గ్రామాల జబితాలో కొత్తపాలెం ఉన్నట్టు, కొత్తపాలెంకి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఇప్పటికే రూ. 6.90 లక్షల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. వీబీ జీ రాం జీ పథకం కింద రోడ్డును మంజూరు చేశారు. గ్రామస్తులు చెప్పిన ప్రతి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గిరిజనుల ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలు అడవితల్లి బాట కింద గిరిజన గ్రామాలకు నిర్మించిన రోడ్లకి ఇరువైపులా పనస, సీతాఫలం లాంటి పండ్ల మొక్కల చెట్లు మొక్కలు నాటాలని పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు. తద్వారా గిరిజనులకు అదనపు ఆదాయం చేకూరుతుందన్నారు. కొండవాలు ప్రాంతాల్లో బ్యాంబూ కాటేజీలు ఏర్పాటు చేయడం ద్వారా ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలనీ, హోం స్టేలు, ఫిల్మ్ షూటింగ్ స్పాట్లుగా గిరిజన గ్రామాల్లోని వ్యూ పాయింట్లను అభివృద్ధి చేయాలనీ దిశా నిర్దేశం చేశారు. ప్రైవేటు సెక్యూరిటీ సంస్థల్లో గిరిజన యువతకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలన్నారు. ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాడేరు పర్యటనకు వచ్చిన పవన్ కళ్యాణ్ కి దారిపొడుగునా గిరిపుత్రులు ఘనస్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయాల ప్రకారం పసుపు కలిపిన అక్షతలతో నుదిటిన బొట్టు పెట్టి ఆహ్వానం పలికారు. గిరిజన ప్రాంతాల్లో పూసే పూలు, కాఫీ గింజలతో తయారు చేసిన పుష్పగుచ్చాలను అందజేశారు. దారిపొడుగునా తమ సమస్యలు తెలియజేస్తూ అర్జీలు సమర్పించారు. తిరుగు ప్రయాణంలో పాడేరు శివారులోని లలితా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు.

# అరణ్యమే వేదిక... గిరిజనమే అతిథులు..

- పాడేరు నియోజకవర్గంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం
- మారుమూల గిరిజన గ్రామం ఓనూరులో పార్టీ పతాకం ఆవిష్కరించిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్
- సంప్రదాయ రీతిలో పవన్ కళ్యాణ్‌కి స్వాగతం పలికిన అడవి బిడ్డలు
- అడవితల్లి బాట పథకంలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో వేసిన బీటీ రోడ్లను స్వయంగా పరిశీలించిన ఉపముఖ్యమంత్రి



**పాడేరు, మార్చి14, ప్రభాతవార్త:**



అడవి నాకు అమ్మలాంటిది... అరణ్యాన్ని నమ్ముకొని బతికే గిరి బిడ్డలు నా తోబుట్టువులు అని చెప్పే ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆ మాట ఆచరణలో చూపించారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పచ్చటి అడవి మధ్యలో, గిరిపుత్రులే ముఖ్య అతిథులుగా నిర్వహించారు. శనివారం పాడేరు పర్యటనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ , రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి: జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పార్టీ ఆవిర్భవ దినోత్సవాన్ని పాడేరు నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామం అయిన ఓనూరులో నిర్వహించారు. గిరిజనులు ఆప్యాయంగా నిర్మించుకున్న పార్టీ స్తూపాన్ని పవన్ కళ్యాణ్ ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. గిరిజనులు ఆయనకు ఆప్యాయంగా తమ సంప్రదాయ థింసా నృత్యంతో ఆహ్వానం పలికారు. వేడుకలను వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలను పవన్ కళ్యాణ్ ఆప్యాయంగా పలకరించారు. పార్టీ కోసం పాటుపడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నడుస్తూ.. పరిశీలిస్తూ... ప్రేమగా పలకరిస్తూ అనంతరం ఆయన ఓనూరు కూడలి నుంచి నందిగరువు వరకు 2.4 కిలోమీటర్ల మేర అడవితల్లి బాట పథకంలో భాగంగా పీఎం జన్ మన్ ద్వారా నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను, అడవితల్లి బాట పథకంలో నిర్మించిన రోడ్ల వివరాలను అధికారులు పవన్ కళ్యాణ్ కి వివరించారు. బీటీ రోడ్డుపై ఆయన నడుస్తూనే మార్గ మధ్యంలోని గ్రామాల ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. పవన్ కళ్యాణ్ ని చూసేందుకు వచ్చిన స్కూలు పిల్లలను దగ్గరికి తీసుకొని, వారితో ఫొటోలు దిగారు. స్కూలు బ్యాగులను అందించారు. ఓనూరు గ్రామంలో స్థానికులతో ముచ్చటించి వారి సమస్యలు తెలుసుకున్నారు. అక్కడే అంగన్వాడీ కేంద్రాన్ని, పాఠశాలలను పరిశీలించి పిల్లలతో ముచ్చటించారు. విద్యార్థుల మధ్యలో కూర్చొని పాఠశాల సౌకర్యాల గురించి వాకబు చేశారు. పిల్లలు తయారు చేసిన సైన్సు ప్రాజెక్టులను, పరిశీలించి, బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. స్కూలు పిల్లలకు కిట్లు పంపిణీ చేశారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా వేసిన పనులను స్వయంగా పరిశీలించి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి నడుచుకుంటూ నందిగరువులో గిరిజనులతో మాటమంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు. కార్యక్రమంలో పాడేరు నియోజక వర్గం జనసేన ఇంచార్జ్, జానపద కళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ వంపూరు గంగులయ్య, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస రావు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు ఉద్యోగ జేఏసి వినతి

**పాడేరు,మార్చి14, ప్రభాతవార్త**



పాడేరు పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి అల్లూరి సీతారామ రాజు జిల్లా ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లు ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ చైర్మన్ మరియు కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎల్. రవీంద్రబాబు పాత్రుడు, సెక్రటరీ యు వెంకటగిరి, వైస్ చైర్మన్ ఆర్. జగన్ మోహనరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుల్లేలి సింహాద్రి కలిసి అల్లూరి సీతారామ రాజు జిల్లా పరిధిలో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ ఎల్. రవీంద్రబాబు పాత్రుడు మాట్లాడుతూ ప్రత్యేకంగా అల్లూరి సీతారామ రాజు జిల్లాను విశాఖపట్నం జోన్-1 లోనే కొనసాగించాలని, జోన్ మార్పుల వల్ల ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, పరిపాలనా పరంగా కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. జోన్-1లో కొనసాగింపే ఈ జిల్లాకు న్యాయసమ్మతమని, ఉద్యోగుల సంక్షేమానికి అవసరమని స్పష్టం చేస్తూ తద్వారా స్థానిక యువతకు ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ఎల్. రవీంద్రబాబు పాత్రుడు, సెక్రటరీ యు .వెంకటగిరి, వైస్ చైర్మన్ ఆర్. జగన్ మోహనరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుల్లేలి సింహాద్రి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అల్లూరి జిల్లా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మరియు పెన్షనర్ల హక్కుల సాధన కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్‌కు జిఓ3 పై వినతి పత్రం

**పాడేరు,మార్చి14, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో నందిగరువు మాట మంతి కార్యక్రమం లో భాగంగా పాడేరు వచ్చిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి దృష్టికి జి ఓ 03 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమాక చట్టం చేసి 100 ఆదివాసులకు ఉద్యోగ అవకాశలు కలిపించాలని,మరియు అల్లూరి జిల్లా ను జోన్ వన్ లోనే కొనసాగించాలని ఉప ముఖ్యమంత్రి వారికీ గిరిజన ఉద్యోగులు సంఘం అధ్యక్షులు మసాడా ఈశ్వరరావు వినతి పత్రం అందించారు. వారితో పాటు కోశాధికారి వలసనైని కొండలరావు,, తమర్భ తౌడం నాయుడు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సులు

**అరకులోయ, మార్చి 14, ప్రభాతవార్త :**

అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకలోయ, దుంబ్రిగుడ మండలాల్లో శనివారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా విస్తృతంగా వినియోగ దారులకు అవగాహనా కార్యక్రమాలు జరిగాయి. వినియోగదారుల సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షులు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు కొర్రా సీతారాం అధ్యక్ష తన నిర్వహించారు. అలాగే విద్యార్థులకు వినియోగదారుల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వినియోగదారుల హక్కులు పరిరక్షణ కొరకు యువతి యువకులు, విద్యార్థులు సమక్షంలో అవగహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కాగా కార్యక్రమం లో భాగంగా విద్య, వైద్యం, వ్యవసాయం, త్రాగు నీరు, సాగునీరు, తూనికలు, కొలతలు, బాల్య వివాహ నిర్మూలన, తదితర గిరిజ చట్టలపై విస్తృత అవగహన కల్పించారు. ప్రత్యేకంగా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహనా పరుస్తూ విద్య దశలో ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం, పోర్టిఫైడ్ రైస్. ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం పొందాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు.

## రాజాం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా రిజిస్టర్ మోహన్ రావు



**రాజాం, మార్చి 14 ప్రభాతవార్త**

రాజాం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ విజయనగరం జిల్లా రిజిస్టర్ ఎస్. మోహన్ రావు సందర్శించారు. ముందుగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వినియోగదారులతో వారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రిజిస్ట్రేషన్ సమయంలో మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వాళ్లతో సత్ప్రవర్తనతో మెలగాలని సిబ్బందిని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తిన అధికారులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం కార్యాలయంలో రికార్డ్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పలు విషయాలను అధికారిని వేణును అడిగి తెలుసుకున్నారు. ఆమె రిజిస్టర్ మోహన్ రావుతో మాట్లాడుతూ కార్యాలయంలో తక్కువ సిబ్బందితో ఇబ్బందులను ఎదుర్కొంటూ పని చేయవలసి వస్తుందని ఆయనకు తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ కార్యాలయంలో సిబ్బంది కొరత లేకుండా పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రిజిస్టర్ మోహన్ రావుతో పాటు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మెలుకువలు పాటించు...మార్కులు సాధించు

### హిందీ వందకు వంద సాధ్యమే



**కంచిలి, మార్చి 14 ప్రభాతవార్త**

పదవ తరగతి హిందీ పరీక్షల్లో పేరాగ్రాఫ్ ప్రశ్నలే కీలకమని అక్షర దోషాలు లేకుండా రాస్తే 100కు 100 సాధ్యమని భాషా ప్రచారకులు నిరంజన్ ఖడంగా అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మార్చి 18న జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా విద్యార్థులు ఈ మెలకువలు పాటిస్తే భయపడుతున్న విద్యార్థుల సైతం ఉత్తీర్ణత సాధించగలరని వారు అన్నారు. మొదటి సెక్షన్‌లో పేరాగ్రాఫ్‌లు చక్కగా చదివి అవగాహన కలిగించుకొని ప్రశ్నలకు జవాబులు ఒక్క వాక్యంలో ఆప్షన్ రూపంలో రాయాల్సి ఉంటుంది. కవి పరిచయములు ఆర్సినిశాంక్ విహారి గురించి చదవాల్సి ఉంది. లేఖకు పరిచయాలు కాక కాళేల్కర్ విష్ణు ప్రభాకర్ గురించి చదవాల్సి ఉంటుంది. రెండవ సెక్షన్‌లో రహీంకి సంబంధించి దోహాలు అంతరాష్ట్రీయ. స్తర్. పర్ హిందీ లోకగీత్ ఈద్గాహ్ భరస్తే బాదల్ కణ కనకా అధికారి జల్లి జీవన్ ఝాన్సీ అబ్దుల్ కలాంకి సంబంధించి ప్రశ్నలు చదవాల్సి ఉంది. ఉపవాచక పాఠం దొకలాకర్ ప్రశ్నలు చదవాల్సి ఉంది. మూడవ సెక్షన్‌లో చుట్టి పత్ర విహారయాత్ర పత్రం వ్యాసరచనలు దూరదర్శన్ రాష్ట్రీయ త్యోహార్ స్వచ్ఛభారత్ పుస్తకాలై అంశాలపై క్షుణ్ణంగా ఆరు సైడ్ హెడ్డింగ్‌లతో అందమైన దస్తూరితో వ్రాయాల్సి ఉంది సెక్షన్ 4లో భాషా కీ బాత్ వ్యాకరణాంశాలపై ఆప్షన్ ఉండటం వలన విద్యార్థికి మరింత సులువు అవుతుందని ఆయన పేర్కొన్నారు. వెనుకబడిన విద్యార్థులు, సందేహం ఉండే విద్యార్థులు పరీక్షలకు ముందు హిందీ భాష ప్రచార సమితి సోంపేట ఏ టైంలో అయినా ఫోన్ నెంబర్ 9441060481 కు సంప్రదించాలని కోరారు.

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి

### మహిళలకు చీరలు పంపిణీ అనంతరం ర్యాలీ నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు



**రణస్థలం, మార్చి 14 ప్రభాతవార్త**

జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి వడ్డాది శ్రీనివాస రావు పిలుపు నిచ్చారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఆపార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ఆపార్టీ జిల్లా అధ్యక్షులు పిషిణి చంద్రమోహన్, ఎచ్చెర్ల సమన్వయకర్త విశ్వక్సేన్ సూచన మేరకు మండలంలోని పైడిభీమవరంలో జెండాను ఆవిష్కరించి అనంతరం మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదుకై నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత్వం పొంది పార్టీలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పైడిభీమవరం సీనియర్ నాయకులు ఇనుకోటి రాంబాబు, దాము సత్తిబాబు, తేజ, శ్రీరామ్, సత్యనారాయణ, రమణ, తెదేపా యువ నాయకులు లక్ష్మణరావు, సంతోష్, వాసు పాల్గొన్నారు.

## జనసైనికుల త్యాగం మరువలేనిది : జనసేన ఇన్‌చార్జ్ పేడాడ



**ఆముదాలవలస, మార్చి 14 (ప్రభాతవార్త)**

జన సైనికుల త్యాగం మరువలేనిదని జనసేన నియోజక వర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు అన్నారు. శని వారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పేడాడ రామ్మోహన్ రావు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భవించి 13 సంవత్సరములు అయ్యిందని ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేస్తున్నారని అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం జోరుగా సాగుతుందని ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకొని జనసేన పార్టీ అవలంబిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకొని వెళ్లవలసిన బాధ్యత ప్రతి జన సైనికుడి పై ఉందన్నారు. ప్రతి జనసైనికుడికి పార్టీ అండ ఉంటుందని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పేదల జీవనములు మార్పు తీసుకురావాలని లక్ష్యంతో పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. అనంతరం లక్ష్మీనగర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అట్టలు, పెన్నాలు, పెన్సిల్స్, ఎరేజర్స్ సుమారు వందమంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత చదువులకు ఎదగాలని కోరారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి, పట్టణ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పైడి నరేష్ కుమార్, ఎస్.గణేష్, పొట్నూరు ప్రసాద్, కీర్తి, సుశీల, బాగాది తేజేశ్వరరావు, అప్పలరాజు, జనసైనికులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## నేడు దుర్గాభవాని మూడవ వార్షికోత్సవం



**వీరఘట్టం, మార్చి 14 ప్రభాతవార్త**

మండల కేంద్రం వీరఘట్టంలో వెలసిన శ్రీ దుర్గా భవాని మూడవ వార్షికోత్సవం ఈ నెల 15వ తేదీన ప్రముఖ యజ్ఞకర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. యాజీ నేతృత్వంలో ఎంతో సుందరంగా నిర్మించిన ఈ ఆలయం వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం ఏడు నుండి పది గంటల వరకు భక్తులు మట్టి పిడతతో పాలు తీసుకువచ్చి అర్చకులుచే మూల విరాట్‌కు గోత్రనామాలతో పాలాభిషేకం చేయవచ్చు అన్నారు. అలాగే సాయంత్రం 6 నుండి 9 గంటల వరకు దుర్గా సప్తశతి హోమంను నిర్వహించనున్నట్లు యాజి తెలిపారు. విశేష అలంకారంతో వెలుగొందే జగన్మాతను దర్శించుకుని తరించాలని ఆయన కోరారు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే ఈ సువర్ణ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకొని భక్తులు విశేషంగా విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## వడ్డివాడలో ఉచిత హోమియో వైద్య శిబిరం



**సంతబొమ్మాళి, మార్చి 14 ప్రభాతవార్త**

మండలంలోని వడ్డివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మాస్టర్ ఈ కె సేవా సంస్థ శ్రీకాకుళం వారిచే శనివారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ గూట్ల మల్లేశ్వరరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో డాక్టర్ శ్రీకర్, డాక్టర్ శివకుమార్‌లు సుమారుగా 100 మంది రోగులను పరీక్షించి మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో బైరి శంకర్ సవర శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీతారాంపల్లిలో వైభవంగా శ్రీ విజయగణపతి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం



**పాతపట్నం, మార్చి 14 ప్రభాతవార్త:**

మండలంలోని సీతారాంపల్లి గ్రామంలో శ్రీ విజయ గణపతి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు శుక్రవారం, శనివారం రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. వేకువజాము నుంచి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం నిర్ణయించిన శుభ ముహూర్తంలో శ్రీ విజయ గణపతి స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం కన్నుల పండువగా సాగింది. స్థానిక గ్రామస్థులతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. గ్రామం మొత్తం భక్తి గీతాలతో, మంగళవాయిద్యాలతో మారుమోగింది. ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను చాటిచెప్పిన ఈ మహోత్సవం విజయవంతం కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పద్ద లోకేష్, గేదెల బాలకృష్ణ, సుభాష్ ప్రధాన్, గ్రామ ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**సీతంపేట, మార్చి 14 ప్రభాతవార్త**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు జన సైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత రాజకీయ లక్ష్యాలతో ఏర్పడిన జనసేన అనేక రాజకీయ సామాజిక మార్పులకు కారణమైందని. అధినాయకుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్న ప్రతి కార్యకర్తకు పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి, ఇమరక పవన్, పాలకొండ ఎంపీపీ బొమ్మాళి భాను సుధాకర్, గర్భాన సత్తిబాబు, సీతంపేట జనసేన మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథం పాల్గొన్నారు.

## శ్రీ విజయగణపతి స్వామి ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



**పాతపట్నం, మార్చి 14 ప్రభాతవార్త:**

మండలంలోని సీతారాంపల్లి గ్రామంలో శ్రీ విజయగణపతి స్వామి వారి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శనివారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఈ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజల శాంతి, నియోజకవర్గ అభివృద్ధి కోసం స్వామివారిని ఎమ్మెల్యే ప్రార్థించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు అని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందించి సమాజానికి మంచి దారిని చూపుతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు అందరూ కలిసికట్టుగా పాల్గొని ప్రతిష్ఠా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమని గోవిందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆడబిడ్డల ఆరోగ్యమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

### ఉచిత హెచ్‌పివి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



**రణస్థలం, మార్చి 14 ప్రభాతవార్త**

మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అందిస్తున్న హెచ్‌పివి (హ్యూమన్ పాపి ల్లోమా వైరస్) వ్యాక్సిన్‌ను ప్రతి ఆడబిడ్డ వేయించుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రావాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు జనార్దన్ నాయుడు, యమున ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉన్నట్లేనన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో వికసిత్ భారత్ సాధనలో భాగంగా మహిళల ఆరోగ్యంపై ఎన్డీ ఏ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందనారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఎన్డీఏ ప్రభుత్వం ఖరీదైన ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందిస్తున్నాయని, దీనిపై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. లంక శ్యామల రావు, లంక ప్రభాకరరావు, లంక అప్పలనాయుడు, లంక కృష్ణ, డిజిఎం ఆనందరావు, పిన్నింటి బానోజీ నాయుడు, మండపాక కనకారావు, ముల్లు కృష్ణ, బాలి శ్రీనివాసరావు, కెల్ల హేమంత్, గొర్లె అప్పలనాయుడు, లంక వెంకటరమణ, రామారావు, జగదీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి



**కంచిలి, మార్చి 14 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించి మొట్టమొదటి సారిగా గత ప్రభుత్వంలో పాడైపోయిన రాష్ట్రంలో రహదారులు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రజలు మన్ననలు పొందిందని కంచిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు అన్నారు. దానిలో భాగంగా శనివారం ఉదయం కంచిలి మండలం బొగాబెణి బీటీ రోడ్డు నుండి బొనమాలి జెన్నాఘాయి మీదుగా ఎన్ హెచ్16వరకు 5 కిలోమీటర్ల రహదారికి నాలుగు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు పైల పురుషోత్తంరెడ్డి, బంగారు కురయ్య, ఐటీడీపీ కంచిలి మండల అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, నాయకులు బొడ్డ హరిబాబు, జాడపూడి మాజీ సర్పంచ్ పిలక చిన్నబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు మర్రిపాటి పూర్ణ, తెలుగు యువత నాయకులు మద్దిల ఆనంద్, మద్దిల భాస్కరరావు, బొగాబెణి నాయకులు గుమ్మడి వెంకటరావు, కుణితి బాబురావు, రేవంత్, తాతయ్య, నారాయణ, రామయ్య, కేశవరావు, ధర్మారావు, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే కూన



**ఆమదాలవలస, మార్చి 14 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతిస్తుందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శనివారం పొందూరు పట్టణంలో సచివాలయంలో హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ 11, 12 సంవత్సరాలు కలిగిన ఆడపిల్లలకు సెర్వికల్ క్యాన్సర్‌ను నివారించే హెచ్‌పివి వాక్సినేషన్ టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తులో మహిళలను తీవ్రంగా ప్రభావితం చేసే సెర్వికల్ క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించడంలో ఈ టీకా ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. చిన్న వయస్సులోనే ఈ టీకా వేయించడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను ముందుగానే నివారించవచ్చని తెలిపారు. బాలికల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. బాలికల ఆరోగ్యం బాగుంటేనే భవిష్యత్ సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, అందుకే ప్రభుత్వం ఈ తరహా కార్యక్రమాలను చేపడుతోందని వివరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ టీకా వేయించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిగురుపల్లి రామ్మోహన్ రావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు అన్నెపు రాము, సీపాన శ్రీ రంగనాయకులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన వైసీపీ నాయకులు



**సంతబొమ్మాళి, మార్చి 14, ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలంలో మేఘవారం పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి పరపతి శ్రీనివాస్ రెడ్డిని వైసీపీ నాయకులు రాష్ట్ర వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రెటరీ కెళ్ళి జగన్నాయకులు, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు శనివారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో శ్రీనివాస్ రెడ్డి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల వైసీపీ కేడర్ శ్రీనివాస్ ఇంటికి వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జగన్నాథపురం సర్పంచ్ జోగి రాములమ్మ, మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు, పాలతలగం ఎంపీటీసీ అట్టాడ అప్పలనాయుడు, టెక్కలి నియోజవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు నక్కెట్ల నరేష్, బోరుభద్ర పంచాయతీ యువ నాయకులు, జిల్లా బీసీ సెల్ సభ్యులు ముద్దపు ఆనందరావు, దొక్కర నీలకంఠం, మర్రివాడ పంచాయతీ ఇన్‌చార్జ్ గంట ఈశ్వరరావు, గంట కుమార్ తదితర నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## పాతపట్నం మండలంలో సోషల్ ఆడిట్ గ్రామ సభలు



**పాతపట్నం, మార్చి 14 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఐదు గ్రామ పంచాయతీల్లో 18వ విడత సోషల్ ఆడిట్ (సామాజిక తనిఖీ) గ్రామ సభలు శనివారం అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై ఈ సభల్లో సమగ్రంగా చర్చించారు. పాతపట్నంతో పాటు కోదూరు, రంకిణి, గంగువాడ, ఏఎస్ కవిటి గ్రామ పంచాయతీల్లో ఈ సామాజిక తనిఖీ సభలను నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, నిధుల వినియోగం మరియు కూలీలకు అందిన వేతనాలపై సామాజిక తనిఖీ బృందాలు నివేదికలను సభ ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ అంగూరు సురేష్, ఆయా గ్రామ పంచాయతీల, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఈసీ, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు మరియు సోషల్ ఆడిట్ డీఆర్పిలు పాల్గొని పనుల వివరాలను సరిచూశారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా, ప్రతి పైసా అర్హులైన కూలీలకు అందేలా చూడటమే ఈ సోషల్ ఆడిట్ ముఖ్య ఉద్దేశమని అధికారులు ఈ సందర్భంగా గ్రామస్థులకు తెలియజేశారు. గ్రామస్తుల సమక్షంలో జరిగిన ఈ సభల్లో పనుల నాణ్యతను కూడా సమీక్షించారు.

శ్రీకాకుళం వార్త



## అభివృద్ధి పనులకు ఆర్డీవో కృష్ణమూర్తి స్థలపరిశీలన



**కోటబొమ్మాళి, మార్చి 14 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శనివారం టెక్కలి ఆర్డీవో ఎన్. కృష్ణమూర్తి ఆలయ పరిసరాల్లోని స్థలాన్ని గ్రామ పెద్దలతో కలిసి పరిశీలించారు. ఆ ప్రాంతంలో ఉన్న పీఏసీఎస్ కార్యాలయం పరిశీలించి, ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని కేటాయించేందుకు రెవెన్యూ యంత్రాంగం అక్కడ స్థలపరిశీలన చేయాలని తహసీల్దార్ ప్రసాదరావుకు సూచించారు. అంతకు ముందు డిగ్రీ కళాశాల మంజూరు అయిన నేపథ్యంలో అక్కడ స్థలాన్ని, అలాగే పాతపట్నం పక్కన ఉన్న కోనేరు ఆక్రమణలకు గురైనట్లు ఆయన గుర్తించారు. కోనేరు అభివృద్ధి నిమిత్తం అన్ని చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. కొత్తమ్మతల్లి ఆవరణంలోని కొంత స్థలం ప్రైవేటు వ్యక్తులు కలిగి ఉండటం వల్ల వాళ్లను కూడా స్థలం ఇచ్చేటట్లు చేయించాలని, దానికి బదులుగా వేరే ఎక్కడైన స్థలాన్ని వారికి కేటాయించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తక్షణం ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నిర్మాణాలకు ప్లానులు సిద్ధం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం స్థానిక కొత్తమ్మతల్లి ఆలయ కార్యాలయంలో గ్రామ పెద్దలు, అధికారులతో అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ పరిశీలనలో రాష్ట్ర కళింగకోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, ఆలయ కమిటి అభివృద్ధి కమిటి చైర్మన్ కోరాడ చిన్నగోవిందరావు, ఆలయ ఈవో వాకచర్ల రాధాక్రిష్ణ, దేశం నేతలు రాంకుమార్, కె.గోవింద, వీఆర్వో రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు రాక ప్రయాణికులు ఇబ్బందులు...పట్టించుకోని అధికారులు

**కంచిలి, మార్చి 14 ప్రభాతవార్త**

సోంపేట నుండి కేశరపడ మీదుగా కుమ్మరినాగం గ్రామానికి వెళ్లే ఆర్టీసీ బస్సు గత 15 రోజుల నుండి రాకపోవడంతో ఈ ప్రాంతంలో ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొద్దిరోజుల క్రితం రోడ్డు మరమ్మత్తుల వలన తాత్కాలికంగా బస్సు రద్దు చేసి మఠంసరియాపల్లి మీదుగా నడిపించారు. అయితే రోడ్డు పూర్తయ్యి 15 రోజులు గడిచిన బస్సును ఈ రూట్లో నడపకుండా అధికారులు ప్రయాణికులకు ఇబ్బందులు పరుస్తున్నారు. జడ్పిటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రూట్లో ప్రయాణికులు బస్సు రాకపోవడంతో బయట ప్రాంతాలకు వెళ్లలేక ఆటోలకు ఆధారపడుతున్నారు. ఆటోలలో భారీగా చార్జీలు వసూలు చేస్తుండడం వల్ల ప్రయాణికులు డబ్బులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. ఎంఎస్‌పల్లి రూట్‌లో తిరుగుతున్న బస్సుకు ప్రయాణికులు లేనప్పటికీ అధికారులు మాత్రం అదేమీ పట్టించుకోవడం లేదని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు. ఎప్పటికైనా అధికారులు స్పందించి ఎప్పటివలె సోంపేట కుమ్మరి నౌగాం బస్సును కేసరిపడా మీదగా నడిపించాలని పలువురు కోరుతున్నారు. లేకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## ఘనంగా యూటీఎఫ్ మహిళా చైతన్య సదస్సు



**జలుమూరు, మార్చి 14 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా స్థాయి మహిళా చైతన్య సదస్సు శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. సభాధ్యక్షులు బి.ధనలక్ష్మి కార్యక్రమంను ప్రారంభిస్తూ సమాజంలో మహిళల పట్ల వివక్ష కొనసాగుతున్నదని, మతం పట్ల, కులం పట్ల, సమాజ మార్పులో మహిళా ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనది, రేపటి తరాలు ఉజ్వల భవిష్యత్తు కోసం, మన హక్కులు మరియు బాధ్యతలపై చర్చ కోసం, మహిళా సాధికారిత, రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, మహిళా శక్తి సామాజిక ప్రగతిలో మహిళలు పాత్ర, తదితర ప్రాముఖ్యత గల అంశాలపై మాట్లాడారు. ముఖ్య వక్త ఐద్వా పూర్వ రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి ప్రసంగిస్తూ స్వతంత్ర భావాలు కలిగి ఉండి ప్రశ్నించే తత్వాన్ని ఈనాటి సమాజానికి అందించారన్నారు. ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి యన్.అరుణకుమారి మాట్లాడుతూ మహిళలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వాలు పని చేయాలని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు నేరవేర్చాలని, మహిళలకు ఆస్తి హక్కులో సమానవాట ఇవ్వాలని లోకసభలో బిల్లు ప్రవేశపెట్టాలని చెప్పారు. కార్యక్రమంలో నీరజ సుబ్రహ్మణ్యం శిష్యుల సంప్రదాయం నృత్య ప్రదర్శన, పలువురు మహిళా ఉపాధ్యాయులు సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులను అలరించాయి. కార్యక్రమంలో మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సాహిత్య సాంస్కృతిక క్రీడా పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ విజయనగరం జిల్లా గౌరవ అధ్యక్షులు అప్పలనాయుడు శ్రీకాకుళం జిల్లా జిల్లా నాయకులు పొందూరు అప్పారావు, దండు ప్రకాశరావు, గొంటి సురేష్, బి.రవి శికుమార్, బాలక శంకర్రావు, కే రమేష్, ఎం.వి రమణ, కే మణిమాల, ఎస్ నారాయణ రావు, గొండు నారాయణరావు, డి.గణపతి, ఎస్ జయరాం, గిజుగి భాస్కర్, జయరాం మాలి, జన విజ్ఞాన వేదిక సమత జిల్లా కన్వీనర్ పి వేదవతి, 550 మంది మహిళా టీచర్లు హాజరయ్యారు.

## గ్యాస్ కొరత సృష్టించే ఏజెన్సీలపై కఠిన చర్యలు

### జిల్లా బిజెపి అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు



**పాతపట్నం, మార్చి 14 ప్రభాతవార్త:**

వంట గ్యాస్ సరఫరాపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా బిజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్యాస్ కొరత లేకుండా చూడడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ చర్యలు తీసుకుంటుందని అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కేంద్ర పెట్రోలియం మంత్రి హరదీప్ సింగ్ పూరితో ఫోన్‌లో మాట్లాడారని, ఈ విషయంపై కేంద్రమంత్రి వెంటనే స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని, అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని ఆయన తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా అంతర్జాతీయ స్థాయిలో ఇంధన సరఫరా పై కొంత ప్రభావంపడుతున్నప్పటికీ అదే పరిస్థితిని సాకుగా చూపిస్తూ కొన్ని గ్యాస్ ఏజెన్సీలు కృత్రిమ కొరత సృష్టించడం సరైనది కాదని ఆయన అన్నారు. రాష్ట్రంలోని కొన్నిప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరాను కావాలనే ఆలస్యం చేయడం, స్టాక్ ఉన్నప్పటికీ లేదని చెప్పడం, అదనపు ఛార్జీలు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు ప్రజల నుంచి వస్తున్నాయని తెలిపారు. ఈ చర్యల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిరిపురం తేజేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ ఏజెన్సీలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పారదర్శకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. వ్యాపార ప్రయోజనాల కోసం ప్రస్తుత పరిస్థితిని దుర్వినియోగం చేసి కృత్రిమ కొరత సృష్టించడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత సరఫరా శాఖా అధికారులు గ్యాస్ ఏజెన్సీల పనితీరుపై సమగ్ర పరిశీలన చేపట్టాలని ఆయన కోరారు. అవసరమైతే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని, వినియోగదారులపై అదనపు ఆర్థిక భారం పడకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్యాస్ సరఫరా వ్యవస్థపై అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని, అక్రమంగా ధరలు పెంచే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ స్థాపించిన ఈ పార్టీ పండుగను సుడా చైర్మన్ కోరికాన రవికుమార్, భవానిల ఆదేశాల మేరకు జనసేన నాయకులు బూర్లె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం, సామాజిక బాధ్యతలో భాగంగా కొత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా మండల నాయకులు బూర్లె శ్రీనివాసరావు మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆవిర్భావం నాటి నుండి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పోరాటం చేస్తోందని కొనియాడారు. రాష్ట్రంలోని యువత, మహిళలు మరియు సామాన్య ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే శక్తి ఒక్క జనసేన పార్టీకే ఉందని, ప్రజలకు న్యాయం జరిగేలా పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్, మండల ఉపాధ్యక్షుడు అదపాకుల అశోక్, సారిపల్లి వెంకటేష్, చోడవరపు సింహాచలం, కొత్తూరు శ్రీరాములు, రాజశేఖర్, గౌరితో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, వీర మహిళలు మరియు జనసైనికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

